www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 142 | హైదరాబాద్ | సోమవారం | 15-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు జరిపిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు పూర్తయినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు సానుకూలంగా జరిగినట్లు వెల్లడించారు. చర్చల్లో భాగంగా విద్యాసంస్థల యాజమాన్యాలను సమ్మె విరమించాలని కోరినట్లు భట్టి పేర్కొన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాల సమస్యలపై ఇవాళ నిర్ణయం తీసుకుంటామని భట్టి విక్రమార్క తెలిపారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయకపోతే ఈనెల 15 నుంచి కళాశాలలను నిరవధికంగా బంద్ చేయనున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించిన విషయం తెలిసిందే. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని కలిసిన సమాఖ్య సభ్యులు పీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలతో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణా రావు చర్చలు జరిపారు.

# పైసలకు కటకట.. పాలన వెలవెల

- కొత్త మున్సిపాలిటీల్లో సవాలక్ష సమస్యలు
- ఆదాయానికి, ఖర్చుకు పొంతన కుదరక ఇబ్బందులు
- పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి
- మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ అయినా పాత వేతనాలే
- కమిషనర్ల వేతనాలు కూడా జనరల్ ఫండ్ నుంచే
- ఇంజనీరింగ్, ఇతర పాలనా సిబ్బంది కోసం వెయిటింగ్

**ప్రత్యేక గ్రాంట్లు ఇస్తే తప్ప మున్సిపాలిటీల మనుగడ కష్టమే అంటున్న స్థానికులు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఆదాయానికి, ఖర్చుకు పొంతన కుదరక సిబ్బందికి నెలల తరబడి వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొంది. అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం కేటాయించకపోవడంతో పాలన కుంటుపడుతోంది. వివిధ శాఖల నుంచి రావాల్సిన సెస్సులు, గ్రాంట్లు రాకపోవడంతో ఆర్థికంగా సతమతం అవుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దఫాలుగా 20 కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేసింది. ప్రత్యేక గ్రాంట్లు ఇస్తే తప్ప ఈ మున్సిపాలిటీలు మనుగడ సాగించే పరిస్థితి లేదని స్థానికులు అంటున్నారు.

**సిబ్బంది, మౌలిక వసతుల లేమి..**

కొత్త మున్సిపాలిటీల్లో సిబ్బంది, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉంది. మున్సిపాలిటీ పరిధిలోని గ్రామ పంచాయతీలకు సంబంధించిన స్థిర, చరాస్తులు.. భవనాలు, లే ఔట్ అనుమతులు, పన్నుల వసూలుకు సంబంధించిన ఫైళ్లను కమిషనర్లు స్వాధీనం చేసుకుంటున్నారు. కొత్త మున్సిపాలిటీల్లో కమిషనర్, మేనేజర్ వంటి ఒకటిరెండు మినహా మిగతా పోస్టుల్లో సమీప మున్సిపాలిటీలకు చెందిన అధికారులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు కొత్త మున్సిపాలిటీలకు ..మిగతా 3లో




# నగరంలో కుండపోత

- 12 సెంటీమీటర్ల వర్షపాతం
- వాహనదారుల తీవ్ర ఇబ్బందులు
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం
- బంజారాహిల్స్‌లో అధికారులతో కలిసి పర్యవేక్షించిన మేయర్
- అమీర్‌పేట వరద ముప్పునకు హైడ్రా పరిష్కారం



**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. 12 సెంటీ మీటర్లకు పైగా వర్షపాతం నమోదైందని అధికారులు పేర్కొన్నారు. కుషాయిగూడ, రాజేంద్రనగర్, షేక్ పేట, రాయదుర్గం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట, ముషీరాబాద్, తార్నాక, లక్డీకాపూల్, కాచిగూడ, కాప్రా, కీసర, ఎల్బీనగర్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఆదివారం మధ్యాహ్నం కాస్త ఎండగానే ఉన్నా సాయంత్రం మాత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సాయంత్రం జల్లులతో మొదలై రాత్రి 8 గంటల నుంచి 9 గంటల మధ్య భారీగా పడింది. ఈ వర్షంతో రహదారులు జలమయం ..మిగతా 2లో

## మేడారం మహాజాతర కోసం అటవీ మార్గాల్లో కొత్త రహదారులు

- భక్తుల రాకపోకలకు కొత్త రహదారులు
- అటవీ మార్గాల్లో బీటీ రోడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు
- రూ.16.5 కోట్లతో కొండాయి వంతెన పూర్తి
- సంప్రదాయాలకు భంగం లేకుండా ఆధునీకరణ పనులు



2

## రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ముఠాలపై ఉక్కుపాదం

- రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ముఠాలపై భారీ పోలీసు దాడులు
- సికింద్రాబాద్, వరంగల్‌లో గంజాయి స్వాధీనం.. పలువురు అరెస్టు
- ములుగు, ఇనావోలు పరిధిలో వందల కేజీల గంజాయి పట్టివేత
- సంగారెడ్డిలో ఆల్ప్రాజొలామ్ యూనిట్ బట్టబయలు.. నిందితుల అరెస్ట్



2

## శివుడిలా విషాన్ని గొంతులో దాచుకుంటా..

- దేశ వ్యతిరేక శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు
- ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ విమర్శలు
- ప్రజలందరూ ఆ పార్టీ నేతలతో జాగ్రత్తగా ఉండాలి
- అసోం పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ



2




2

## ఆల్ఫాజోలెం కేసులో స్కూల్ సీజ్

- ఆదేశాలు జారీ చేసిన విద్యా శాఖ
- విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చే ఏర్పాట్లు
- స్కూల్ అడ్డాగా ఆల్ఫాజోలెం తయారీ
- నిర్వాహకుడు జయ ప్రకాశ్ గౌడ్ అరెస్ట్

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, పార్టీ గెలుపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం అనుసరించాల్సిన ప్రణాళికలపై ఆయన పార్టీ ముఖ్య నేతలతో నేడు కీలక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తి సమన్వయంతో ..మిగతా 2లో

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం
- కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు ఆదేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- అభ్యర్థి ఎంపికను ఏఐసీసీ చూసుకుంటుందని స్పష్టం చేసిన సీఎం
- బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, పీసీసీ చీఫ్, ముఖ్య నేతలు

## 200 రోజులు దాటినా ఏం చేశారు?

- ఎస్ఎల్బీసీ సొరంగం కూలడానికి కారణాలను మేము రాబడుతాం
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ఆరు మృతదేహాలు నేటికీ వెలికి తీయలేదు
- బాధిత కుటుంబాలకు పరిహారం అందించలేదు
- ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2

## కేటీఆర్‌ను చెప్పుతో కొట్టాలి

- నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా అడ్డు పడుతున్నారు
- అన్నింటినీ రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారు
- బీఆర్ఎస్ హయాలో ఉద్యోగాలు ఇయ్యలే
- మేం ఇస్తుంటే అడ్డుకోవడం సరికాదు
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




2

# క్రీడాభివృద్ధికి రూ.200 కోట్లు

- సీఎం ప్రత్యేక ఫోకస్
- గ్రామీణ క్రీడాకారులను వెలికితీస్తాం
- బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యం చేశారు
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

క్రీడా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్పోర్ట్స్‌పై సీఎం ప్రత్యేక ఫోకస్ పెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో క్రీడారంగం అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేదన్నారు. తాము గ్రామీణ క్రీడాకారులను వెలికితీస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని క్రీడలకు ..మిగతా 2లో

# శివుడిలా విషాన్ని గొంతులో దాచుకుంటా..



- దేశ వ్యతిరేక శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు
- ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ విమర్శలు
- ప్రజలందరూ ఆ పార్టీ నేతలతో జాగ్రత్తగా ఉండాలి
- అసోం పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ

**దరంగ్, సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వారితో కాంగ్రెస్ జట్టు కడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఆదివారం అసోంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దరంగ్ జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పటి ప్రధాని నెహ్రూ ఈశాన్య ప్రజలకు చేసిన గాయాలు ఇప్పటికీ మానలేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు ఆ గాయాలపై ఉప్పు చల్లుతున్నారని ఆరోపించారు. రాజకీయాల కోసం దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపారని, ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ ఇది బయట పడిందని అన్నారు. పాకిస్థాన్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయని, ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందని విమర్శలు చేశారు. ప్రజలు వారందరితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తాను శివ భక్తుడినని, ఎంత తిట్టినా శివుడి మాదిరి విషాన్ని గొంతులోనే దాచుకుంటానని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇస్తే కాంగ్రెస్ పార్టీ అవమానించిందని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటని మోదీ తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి

పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ చేర్చాలని, బూత్ స్థాయి నుంచి పటిష్టంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

"నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనే భరోసాను ప్రజలకు కల్పించాలి. అభ్యర్థి ఎవరనేది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నిర్ణయిస్తుంది. కానీ, అభ్యర్థి ఎవరైనా పార్టీని గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కూడా ఆయన సూచించారు.

ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా సమీక్ష నిర్వహించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.



# నగరంలో కుండపోత

మొదటిపేజీ తరువాయి

అయ్యాయి. ప్రధాన రహదారుల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అలాగే ద్విచక్ర వాహనదారులు ఫ్లైఓవర్ల కింద తలదాచుకున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలిచింది. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. హైడ్రా, జీహెచ్ఎంసీతోపాటు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. మేయర్ గద్వాల విజయలక్ష్మి సైతం పలు ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలిస్తే మ్యాన్ హోల్స్ తెరవద్దంటూ అధికారులు మరోసారి సూచించారు. అదే విధంగా మియాపూర్ మదినాగూడలో జాతీయ రహదారిపై వరద నీరు చేరింది. సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కవాడీగూడ పద్మశాలి కాలనీలో పలు ఇళ్లలోకి నీరు చేరింది.




**అమీర్‌పేట వరద ముప్పనకు హైడ్రా పరిష్కారం**

అమీర్‌పేట వరద ముప్పునకు హైడ్రా పరిష్కారం చూపింది. ఆదివారం భారీగా వర్షం పడినా వరద పరుగులు పెట్టింది. పూడిపోయిన బాక్సు డ్రెయిన్లను తెరవడంతో అమీర్‌పేటకు వరద ముప్పు తొలగింది. దశాబ్దాలుగా పూడికను తొలగించకపోవడంతో మెట్రో స్టేషన్ దగ్గర డ్రెయిన్లు మూత బడ్డాయి. మొత్తం మూడు డ్రెయిన్లలో ఒకటి పూర్తిగా పూడుకుపోగా రెండు సగానికి పైగా బ్లాక్ అయ్యాయి. దీంతో వాటిని తవ్వి భారీ మొత్తంలో పూడికను తొలగించడంతో ఇప్పుడు వరద సాఫీగా సాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మధ్య అమీర్‌పేట పరిసరాలను పరిశీలించారు. తర్వాత సంబంధిత శాఖలన్నీ కలిసి అధ్యయనం చేసి పూడికతీత చేపట్టాయి. దీంతో ఆదివారం భారీగా కురిసిన వర్షానికి నీరు నిలవలేదు. జూబ్లీహిల్స్, కృష్ణనగర్, యూసఫ్‌గూడ, మధురానగర్ ప్రాంతాల్లో భారీగా వర్షం పడింది. పెద్ద మొత్తంలో వస్తున్న వరద సాఫీగా కిందకు సాగిపోయింది. మైత్రి వనం వద్ద పూడుకుపోయిన బాక్స్ డ్రెయిన్లను ఇటీవల జీహెచ్ఎంసీతో కలసి హైడ్రా క్లియర్ చేయడంతో వరద సాఫీగా సాగిపోతున్నది. భారీ మొత్తంలో పూడికను తొలగించడంతో వరద ముంచెత్తే పరిస్థితి తలెత్తలేదు. దీంతో ఆ మార్గంలో వెళ్లిన వాళ్ళు సాఫీగా సాగిపోయారు. భారీ వర్షం పడడంతో హైడ్రా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వరద సాఫీగా సాగుతున్న తీరును చూసి ఊపిరి పీల్చుకున్నారు.

# క్రీడాభివృద్ధికి రూ.200 కోట్లు

మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా తెలంగాణలో కరాటే మాస్ క్రీడగా అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. అందుకే జాతీయ కరాటే పోటీలను విజయవంతంగా నిర్వహించామని వచ్చే ఏషియన్ కరాటే ఛాంపియన్‌షిప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. గొప్ప క్రీడాకారులను తీర్చిదిద్దడం మాస్టర్స్ బాధ్యత అని గుర్తు చేశారు. కరాటేను అధికారిక క్రీడగా పరిగణించాల్సిన అవసరం ఉన్నదన్నారు. మరోవైపు, బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రదేశ్ లింగ్విస్టిక్ మైనార్టీ సెల్, తెలంగాణ హిందీ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన హిందీ దివాస్ కార్యక్రమంలో మాట్లాడుతూ, 1949లో భారత రాజ్యాంగ సభ హిందీని దేశ అధికార భాషగా ప్రకటించిందని మహేశ్ గౌడ్ గుర్తుచేశారు. హిందీ భాష దేశ సమగ్రతకు బలమైన పునాదిగా నిలిచిందని తెలిపారు. ఉత్తరం నుండి దక్షిణం వరకు, తూర్పు నుండి పడమర వరకు కోట్లాది భారతీయులను కలిపే వంతెనగా హిందీ భాష నిలిచిందన్నారు. భారత దేశం అనేక భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలతో కూడిన విశాల గంగోత్రి అని పేర్కొన్నారు. గ్లోబలైజేషన్ ప్రభావంతో ఇంగ్లీష్ ప్రాధాన్యం పెరిగినా, హిందీ తన స్థానాన్ని కోల్పోలేదన్నారు. తెలుగుతో పాటు హిందీ నేర్చుకోవడం, మాట్లాడడం, వాడకాన్ని పెంపొందించడం ద్వారా జాతీయ ఐక్యతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.



# కేటీఆర్‌ను చెప్పుతో కొట్టాలి



- నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా అడ్డు పడుతున్నారు
- అన్నింటినీ రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారు
- బీఆర్ఎస్ హయాలో ఉద్యోగాలు ఇయ్యలే
- మేం ఇస్తుంటే అడ్డుకోవడం సరికాదు
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

కేటీఆర్‌ను చెప్పుతో కొట్టాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా కేటీఆర్ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం దారుణమన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇస్తుంటే కావాలనే కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. గ్రూప్ 1 ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాకూడదని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారన్నారు. గ్రూప్ 1 పరీక్షలలో 563 అభ్యర్థుల దగ్గర 3 కోట్ల రూపాయలు లెక్కన తీసుకొని ప్రభుత్వం వాళ్ళను ఎంపిక చేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇది ఏమాత్రం సరికాదని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1, 2, 3, 4 పెట్టే పరిస్థితి లేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అన్నింటినీ పరిష్కరిస్తూ చట్ట పరంగా ముందుకు సాగుతున్నదని వివరించారు. గ్రూప్ 1 విషయంలోనూ తల్లిదండ్రులు, పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని ముందుకు సాగుతామని తెలిపారు. లేని సమస్యను సృష్టించి బీఆర్ఎస్ నిరుద్యోగులను గందరగోళంలోకి నెడుతున్నదని చామల అన్నారు.




# ఆల్ప్రాజోలెం కేసులో స్కూల్ సీజ్

- ఆదేశాలు జారీ చేసిన విద్యా శాఖ
- విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చే ఏర్పాట్లు
- స్కూల్ అడ్డాగా ఆల్ప్రాజోలెం తయారీ
- నిర్వాహకుడు జయ ప్రకాశ్ గౌడ్ అరెస్ట్

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

ఆల్ప్రాజోలెం కేసులో బోయిన్ పల్లి కంటోన్మెంట్ ప్రాంతంలోని స్కూల్‌ను అధికారులు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన అన్ని అనుమతులను విద్యా శాఖ రద్దు చేసింది. ప్రస్తుతం ఈ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలలో చేర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన జయప్రకాశ్ గౌడ్ ఓల్డ్ బోయిన్ పల్లి సాయిరాం కాలనీ నివాసి. కంటోన్మెంట్ ప్రాంతంలో మేధా పేరుతో స్కూల్ నడుపుతున్నాడు. ఒకటి నుంచి 7వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 130 మంది పిల్లలు చదువుకుంటున్నారు. తేలికగా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో జయప్రకాశ్ గౌడ్ కల్తీ కల్లు తయారీలో ఉపయోగించే ఆల్ప్రాజోలెంను తయారు చేసి అమ్మాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో గురవా రెడ్డి అనే వ్యక్తి నుంచి ఫార్ములాను తీసుకున్నాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాదని స్కూల్‌లోని గదుల్లో రియాక్టర్లు, డ్రయ్యర్లు ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో కెమికల్స్ కొంటూ ఆల్ప్రాజోలెం తయారు చేయడం మొదలు పెట్టాడు. సోమవారం నుంచి శనివారం వరకు ఆల్ప్రాజోలెం తయారు చేసి ఆదివారాల్లో దానిని భూత్పూర్ మండలంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న కల్లు డిపోల నిర్వాహకులకు అమ్ముతున్నాడు. ఈ మేరకు సమాచారాన్ని సేకరించిన ఈగల్ టీం అధికారులు శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి స్కూల్‌పై దాడి జరిపారు. రియాక్టర్లు, డ్రయ్యర్లతోపాటు పెద్ద మొత్తంలో కెమికల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. జయప్రకాశ్ గౌడ్ నుంచి రూ.20 లక్షల నగదును కూడా సీజ్ చేసి ఉదయ్ సాయి, మురళి అనే వ్యక్తులను కూడా అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలోనే విద్యా శాఖ స్కూల్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేసింది.

# 200 రోజులు దాటినా ఏం చేశారు?



- ఎస్ఎల్బీసీ సొరంగం కూలడానికి కారణాలను మేము రాబడుతాం
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ఆరు మృతదేహాలు నేటికీ వెలికి తీయలేదు
- బాధిత కుటుంబాలకు పరిహారం అందించలేదు
- ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగం కూలి 8 మంది కార్మికులు చనిపోయి 200 రోజులు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆరు మృతదేహాలను ఇప్పటికీ వెలికి తీయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు ఎలాంటి పరిహారం కూడా అందించలేదని ధ్వజమెత్తారు. 'అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికి తీయలేకపోయింది, కుటుంబాలకు ఎటువంటి పరిహారం కూడా చెల్లించలేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీ ఘటనకు 200 రోజులు అయిన సందర్భంగా ఆదివారం ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కేటీఆర్ ఫైరయ్యారు. అలాగే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన బీజేపీ ప్రభుత్వం, ఎస్ఎల్బీసీ ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదని, ఒక్క ప్రశ్న కూడా ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు. ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయి 200 రోజులు దాటినా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున, ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తామని, కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు తాము సమాధానాలు రాబడతామని, ఇది బీఆర్ఎస్ వాగ్దానం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ముఠాలపై ఉక్కుపాదం

- రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ముఠాలపై భారీ పోలీసు దాడులు
- సికింద్రాబాద్, వరంగల్‌లో గంజాయి స్వాధీనం.. పలువురు అరెస్టు
- ములుగు, ఇనావోలు పరిధిలో వందల కేజీల గంజాయి పట్టివేత
- సంగారెడ్డిలో ఆల్ప్రాజొలామ్ యూనిట్ బట్టబయలు.. నిందితుల అరెస్ట్



**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్ ముఠాలపై పోలీసులు దాడులు మరింత వేగవంతం చేశారు. ఈగిల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లలో భారీగా డ్రగ్స్ స్వాధీనం అయ్యాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నాలుగు మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేసి 91 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైలులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకుని మరో 5 కేజీల గంజాయిని స్వాధీనం చేశారు. ఇదే సమయంలో వరంగల్‌లో కొణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో మూడు మందిని అదుపులోకి తీసుకొని 32 కేజీల గంజాయిని పట్టుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు 8 లక్షల రూపాయలని పోలీసులు వెల్లడించారు.

ములుగు జిల్లా వాజేడు పరిధిలో ఇద్దరిని అరెస్టు చేసి 30 కేజీల గంజాయిని స్వాధీనం చేశారు. దాని విలువ 7.5 లక్షల రూపాయలుగా అంచనా వేయబడింది. వరంగల్ ఇనావోలు పరిధిలో మరో పేడ్లర్‌ను అరెస్టు చేసి భారీగా 214 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసిన గంజాయి విలువ 53.5 లక్షలు అని పోలీసులు తెలిపారు.

ఇక సంగారెడ్డిలో ఆల్ప్రాజొలామ్ తయారీ యూనిట్‌ను గుట్టురట్టు చేసిన పోలీసులు, 270 గ్రాముల ఆల్ప్రాజొలామ్, 7.890 కేజీల నోర్దయాజిపామ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులు గౌండ్ల శ్రీనివాస్ గౌడ్, గౌండ్ల మల్లేశంలను అరెస్టు చేశారు. మొత్తంగా ఈ దాడుల్లో పోలీసులు 16.31 లక్షల రూపాయల విలువైన డ్రగ్స్, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ముఠాలపై ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# భారత్ అదరహో..

- పాక్‌ను చిత్తు చేసిన టీమిండియా
- చిరకాల ప్రత్యర్థిపై మళ్లీ ఆధిపత్యం
- దాయాదిని 127/9కే కట్టడి
- బ్యాటింగ్‌తో అలరించిన అభిషేక్,
- సూర్యకుమార్, తిలక్ వర్మ

**దుబాయ్, సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

ఆసియా కప్ 2025లో భారత జట్టు తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, అభిమానులను ఉర్రూతలూగించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్‌ను భారత బౌలర్లు 127/9కే కట్టడి చేశారు. బంతితో కుల్దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (18/2), బుమ్రా (28/2) అద్భుత ప్రదర్శన కనబరిచారు. పాకిస్థాన్ విధించిన 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత బ్యాట్స్‌మెన్లు, ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (31; 13 బంతుల్లో) తన బ్యాటింగ్‌తో అలరించగా, సూర్యకుమార్ యాదవ్ (47), తిలక్ వర్మ (31) నిలకడగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ విజయంతో టీమిండియా ఆసియా కప్‌లో ఫైనల్స్ దిశగా మరింత బలంగా అడుగులు వేసింది. భారత్ సాధించిన ఈ గెలుపుతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.



# మేడారం మహాజాతర కోసం అటవీ మార్గాల్లో కొత్త రహదారులు

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**



ములుగు జిల్లా మేడారం మహాజాతర ఏర్పాట్లలో భాగంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్త రహదారులు నిర్మించనున్నట్లు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. వచ్చే జనవరిలో జరగబోయే మహా జాతరను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం వేగవంతంగా పని చేస్తోందని ఆమె తెలిపారు.

రహదారులు అత్యంత కీలకమని గుర్తించిన మంత్రి సీతక్క, జిల్లా ఎస్పీతో పాటు మేడారం సర్కిల్ పోలీస్ అధికారులతో కలిసి కొత్త మార్గాలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న రోడ్లను వెడల్పు చేయడంతో పాటు అటవీ మార్గాల్లో కొత్త రహదారులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ లేకుండా భక్తులు సులభంగా మేడారం ఆలయానికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కొండపర్తి-గోనెపల్లి-ముత్తాపురం మీదుగా పడికాపురం వరకు రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు, కాల్వపల్లి నుంచి కన్నేపల్లి వరకు, కాల్వపల్లి నుంచి ఊరటం వరకు రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. ముఖ్యంగా ఊరటం మార్గంలో బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఛత్తీస్గఢ్, ఖమ్మం వైపుల నుంచి వచ్చే భక్తులకు చిన్నబోయినపల్లి మీదుగా ఊరటం దాకా కొత్త మార్గం అందుబాటులోకి రానుంది.

# సిద్దిపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

- **వివిధ రాష్ట్రాలకు అభివృద్ధి పాఠాలు నేర్చుకొని.. ప్రగతి కి ప్రయోగ శాల గా నిలిచింది సిద్దిపేట..**
- **నాడు విజయ గాథల అభివృద్ధి పేట గా సిద్దిపేట..**
- **నేడు అర్ధంతరాంగ అభివృద్ధి ఆగిన సిద్దిపేట...**
- **పదవులు ఉండొచ్చు పోవచ్చు... సిద్దిపేట ప్రజలకు నిత్యం జవాబుదారులం..**
- **నేడు సిద్దిపేట అభివృద్ధి పై జరుగుతున్న అక్కసు ఆందోళన గురి చేస్తుంది..**
- **జర్నలిస్ట్ లుగా నాడు విజయ సిద్దిపేట వ్రాసిన మీరు... నేడు అభివృద్ధి వెనుక పాటు పై ఆలోచించాలి..**
- **జర్నలిస్ట్ లకు అన్ని సమయాల్లో అండగా ఉన్నాం..**
- **కరోనా సమయంలో నేను హెల్త్ మినిస్టర్ గా ఉండి అనేకమంది జర్నలిస్టులను కాపాడుకున్నాం...**
- **సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.**

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**

సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. జర్నలిస్టు లకు కరోనా సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారని, జర్నలిస్టులు బయటకు కనబడేంత లోపట ఉండదని వారికి చాలా కష్టాలు ఉంటాయని చెప్పారు..ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టు లకు అన్ని విధాల సహాయం చేసామని, కరోనా సమయంలో నేను ఆరోగ్య శాఖ మంత్రి గా ఉండి అనేకమంది జర్నలిస్టులను కాపాడుకున్నామని గుర్తు చేశారు.. బి.ఆర్.ఎస్ అదికారంలో ఉన్నప్పుడు మన సిద్దిపేట కు చాలా రాష్ట్రంల నుండి సిద్దిపేటను చూడడానికి వచ్చారని.. సిద్దిపేట దేశానికి ఆదర్శం గా నిలుపుకున్నామని చెప్పారు.. సిద్దిపేట ఎన్నో రాష్ట్రాల వారు ఇక్కడి వచ్చి చూసి నేర్చుకొని వెళ్లారు.. సిద్దిపేట అభివృద్ధి పాఠం..ప్రగతి కి ప్రయోగ శాల అని మేచ్చుకున్నారన్నారు.. భారత దేశంలో ని చాలా మంది ఇతర దేశాల వారు మన ఇబ్రహింపూర్ కు వచ్చి చూసారన్నారు..భారతదేశంలో ఉండే బ్రటిష్ అంబాసిడర్ వచ్చి చెత్త కాంపోస్ట్ తయారి విధానాన్ని చూశారని ఎంతో మంది సిద్దిపేట భేష్...!! అన్నారు.. అయిల్ ఫామ్ తోటలు అంటే తెలియని వారికి అ పంటను పరిచయం చేసి అత్యదికంగా దిగుబడి వచ్చేలా చేసామని.. కానీ నాడు విజయ గాథల సిద్దిపేట ను మీరు ఎంతో అద్భుతం గా వ్రాసారు అలాంటి సిద్దిపేట నేడి అభివృద్ధి పనులు ఆగిపోయి వెక్కినరించే విధంగా మారిందని అభివృద్ధి ని అర్ధంతరంగా ఆగిన సిద్దిపేట గా అయిందని ఆవేదన వ్యక్తం చేసారు.. మన ఈరోజు చూస్తే అభివృద్ధి మొత్తం ఆగిపోయింది.. సిద్దిపేట కు మంజూరు అయిన వెటర్నరీ కళాశాల ను కొడంగల్ కు తరలించుక పోయాడు.. సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కొరకు నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్ధాంతరంగా అపారన్నారు.. చిన్నకోడూర్ ఫోర్ లైన్ రోడ్ మధ్యలోనే అగిపోయినాయి. రెండు సంవత్సరాల లో అవుటర్ రింగ్ రోడ్డులో ఉండే గుంతలను కూడా పూడ్చలేదన్నారు.. శిల్పారామం శిలా పలకానికే పరిమితం అయిందన్నారు.. అ రోజు విజయాలను వార్తలుగా రాశారు ఇప్పుడు సిద్దిపేట అభివృద్ధి కష్టాల పై కూడా సిద్దిపేట జర్నలిస్ట్ లుగా బాధ్యత గా అలోచించండి.. రెండు సంవత్సరాల లో ఒక్క రూపాయి కూడా రాలేదు.. ఒక్క పని కూడా జరగలేదన్నారు. పాతవి ఆపారు.. కొత్త పనులు ఒక్కటి తేలేదని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు...





మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్ బాండ్స్ అందుకుంటున్న సిద్దిపేట జిల్లా వీడియో జర్నలిస్టులు.





# రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న యూరియా

- **అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి సమయానికి యూరియా అందక పంట నష్టం వాటిల్లుతుందని రైతుల ఆవేదన**
- **యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు**
- **గంటలతరబడి నిరీక్షణ...**
- **బస్తాదొరకడమూ గగనమే...**
- **తెలంగాణలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు**
- **రైతులు రోజంతా నిలుచున్నా యూరియా బస్తా దొరకడం కూడా గగనంగా మారింది.**



సహకార సంఘాల కార్యాలయాల్లో గంటల తరబడి వేచి చేసినా దొరకడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉన్నప్పటికీ చివరకు యూరియా లేదన్న సమాధానంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. చెప్పులు క్యూలైన్ లో పెట్టి మరీ ఎదురు చూపులు చూస్తున్నారు. వర్షంలోనూ క్యూ లైన్ లో ఉండి ఎదురు చూస్తున్నారు. అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన యూరియాను విడుదల చేయాలని. ఆందోళనలు ధర్నాలు రాస్తా రోకోలకు రైతన్నలు దిగారు.బస్తా కూడా దొరకక... ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా, వర్షాలు సమృద్ధిగా పడుతున్నప్పటికీ యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు పడుతుంది. గంటల తరబడి క్యూలో నిల్చున్నప్పటికీ తమ వంత వచ్చేసరికి బస్తా అయినా దొరకకపోతుందా? అన్న ఆశతో అన్నదాతలు పనులు మానుకుని సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. చివరకు ఒక్కొక్కరికి ఒక్క బస్తా ఇస్తుండటంతో అది సరిపోదని కూడా మరికొందరు వాపోతున్నారు.రైతులు వరి నాట్లు వేసి రెండు నెలలు దాటుతున్నప్పటికీ యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన చెంతున్నారు. రేపు రా, మాపురా అంటూ తమను తిప్పుకుంటున్నారే తప్పించి యూరియా బస్తాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అనేక ప్రాంతాల్లో యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో యూరియా కొరతతో ఖరీఫ్ సీజన్ లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలి
యూరియా సరఫరాను వెంటనే పెంచాలి.

అప్పటివరకు యూరియా పంపిణీకి అవలంభిస్తున్న ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

సిద్దిపేట రూరల్; సిద్దిపేట జిల్లా రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామంలో యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుంచి చెప్పులు క్యూ లైన్ పెట్టి పడిగాపులు కాసిన రైతులు ఓ పక్క యూరియా దొరకక సతమతమవుతుంటే ఓటీపీ విధానం తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఓటీపీ (వన్ టైమ్ పాస్వర్డ్) వెంటనే రద్దు చేయాలని,యూరియా కోసం రైతుల గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ,ఓటీపీ విధానం తమకు తలనొప్పిగా మారిందని రైతులు వాపోయారు.



**కంతుల పర్శరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9704613827**









## శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ దంపతులు.

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 14 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని చూడగానే మహిమలు గల అమ్మవారిగా దర్శనమిస్తున్నారని అదేవిధంగా 75 సంవత్సరాల చరిత్ర ఉన్న అమ్మవారి సన్నిధిలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని త్రీటౌన్ సీఐ దంపతులు ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో త్రీ టౌన్ సీఐ దంపతులను ప్రత్యేక పూజలు చేయించి, అమ్మవారి చిత్రపటాన్ని,తీర్థ ప్రసాదాలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, ఆలయ కమిటీ శాశ్వత సభ్యులు చందిరి దుర్గారెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మల్లుగారి ప్రేమ్, కమిటీ సభ్యులు నక్కల నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**సిద్దిపేట 14 సెప్టెంబర్ 2025**
సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవపూర్ గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సాయంత్రం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. తరగతిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు... భోజనం రుచికరంగా ఉన్నాయా, హాస్టల్ వసతి సౌకర్యంగా ఉందా అని అడగ్గా బాగానే ఉందని తెలిపారు. బాగా చదువుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వంట గదిలోకి వెళ్ళి సిబ్బందితో మాట్లాడుతూ.. వండిన ఆహారాన్ని పరిశీలించి మెనూ ప్రకారం రుచికరంగా వండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అన్ని రిజిస్టర్ లు వెరిఫై చేశారు.





## అధికారులను బలి చేసే కార్యక్రమాలు మానుకోవాలి

- **BRS మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు**

**చేర్యాల, సెప్టెంబర్ 14 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరు ప్రతాప్ రెడ్డి శంకుస్థాపన చేయబోయారు తిరిగి అధికారుల హెచ్చరికలతో వారు అతి కార్యక్రమాలు విరమించుకోవడం జరిగింది అయినా కానీ ఎలాంటి అర్హత తోటి ప్రతాప్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు అని కోతి దాసు ప్రశ్నించారు.. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అయినా రాజ్యాంగబద్ధంగా,ప్రజా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యే కి మాత్రమే అవకాశం ఉంటుందని ఓడిపోయిన అభ్యర్థులకు అటువంటి అవకాశం ఉండదని కనీస జ్ఞానం కొమ్మూరికి లేదన్నారు.. నీవు చేస్తున్న అక్రమ పనులకు ఇక్కడ తావు లేదన్నారు , ఈ కార్యక్రమలో యూత్ అధ్యక్షులు ఆకుల రాజేష్, సోషల్ మీడియా ఇంచార్జి బంగారిగల్ల కిరణ్, యువజన నాయకులు ఎర్రోళ్ల యాదగిరి, పండుగ రమేష్ పాల్గొన్నారు..

# టీడీఎఫ్ అట్లాంటా చాప్టర్ సహకారంతో...

- **ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 ( సిద్దిపేట పవర్ ):** జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రంలో స్నేహిత ఫుడ్స్ అనే ఆహార ఉత్పత్తుల సంస్థ ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యులు భవాని రెడ్డి, తెలంగాణ డెవలప్మెంట్ ఫారం ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి ,సుభిక్ష అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్ నరేందర్ గరిడి పాల్గొన్నారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్ ని తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రైతు కుటుంబాలకు చెందిన ఒంటరి మహిళలు కలిసి స్థాపించారు. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ని టీడిఎఫ్ అమెరికా అట్లాంటా చాప్టర్ వారి ఆర్థిక సాయంతో స్థాపించారు. ఈ సందర్భంగా టీడిఎఫ్ యూఎస్ఏ అధ్యక్షులు శ్రీనివాసులు మణికొండను టిడిఎఫ్ యూఎస్ఏ అట్లంట చాప్టర్ సభ్యులైన స్వాతి సూదిని , తోట గణేష్ ,వాణి గడ్డం లను సంస్థ సభ్యులు అభినందించారు, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం వనిత చేత ప్రాజెక్ట్ లో భాగంగా తెలంగాణ ప్రాంతంలో మహిళల స్వాలంబన కొరకు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఎంతో కృషి చేస్తున్నట్టు ఇండియా అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి గారు తెలిపారు ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో మహిళలు వాళ్ల కాళ్లపై వాళ్ళని చూడడానికి అనేక రంగాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా మహిళలకు కుట్టు మిషన్ పైన శిక్షణ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు శిక్షణతో పాటు స్కిల్ డెవలప్మెంట్ మరియు వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అదేవిధంగా వాళ్ళు ఇండస్ట్రీ పెట్టుకోవడానికి కావలసిన సదుపాయాలు ఈ సంస్థ ద్వారా సహకరిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ సభ్యురాలు మారకంటి భవాని మాట్లాడుతూ మహిళలు ముందుకు వచ్చి అభివృద్ధి చెందాలని



వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీఎఫ్, సుభిక్ష టీం సభ్యులు, తరిగొప్పుల మండల కేంద్రంలో గల వివిధ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ మెడికల్ కాలేజీ 71 వ్యవస్థాపక దినోత్సవ సెలబ్రేషన్స్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (సిద్దిపేట పవర్ ):** గాంధీ మెడికల్ కాలేజీ 71వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం కళాశాల ఆలుమ్ని అసోసియేషన్ హాలులో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆలుమ్మి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ D.రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ పీవీ.నందకుమార్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ K. మహేష్, GST అడిషనల్ కమిషనర్ డాక్టర్ దొంతి గాంధీ, కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే ఇందిరా, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి లు అతిథులుగా హాజరయ్యారు. గాంధీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.ఆర్ లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ A. వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య విద్యా అధ్యాపకులుగా పని చేసిన రిటైర్డ్ ప్రొఫెసర్ లు డాక్టర్ సుధా రమణి, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అశోక్ కుమార్ లను సన్మానించారు. గాంధీ మెడికల్ కాలేజీ లోని వివిధ విభాగాలలో యూజీ, పీజీ, సూపర్ స్పెషాలిటీ లలో ప్రతిభ కనబరచి మెరిట్ సాధించిన 64 మంది వైద్య విద్యార్థులకు బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను అందించారు. పేద వైద్య విద్యార్థులకు స్కాలర్ షిప్ లను ఇవ్వడానికి కొందరు పూర్వ విద్యార్థులు తమ వంతుగా 20 లక్షల రూపాయల విరాళాలను సభా వేదికపై అలుమ్ని అసోసియేషన్ కు అందించారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి మాట్లాడుతూ.. ఆస్పత్రిలో కొన్ని విభాగాల్లో వైద్య పరికరాలు అవసరం ఉన్నాయని చెప్పగానే అక్కడే ఉన్న పూర్వ విద్యార్థులు వాటిని తాము సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.



## మేధా హైస్కూల్ గుర్తింపును రద్దు చేయాలి..

- **ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి.**
- **బిజెపి నాయకురాలు ఎం.రాజేశ్వరి.**

**సికింద్రాబాద్, సెప్టెంబర్14 ,( సిద్దిపేట పవర్ ):** సికింద్రాబాద్ లో పగలంతా తరగతులు నిర్వహిస్తూ రాత్రంతా మత్తు పదార్థాలు తయారు చేస్తున్న మేధా హై స్కూల్ గుర్తింపును వెంటనే రద్దుచేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకొని తెలంగాణ యువత జీవితాలను కాపాడాలని బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఇటీవలే 12 కోట్ల డ్రగ్స్ పట్టుబడ్డాయని అది మర్చిపోకముందే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన తరగతి గదుల్లో మత్తు పదార్థాలు తయారు చేయడం క్షమించ లేని చర్య అని అన్నారు. విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని రాజేశ్వరి డిమాండ్ చేశారు. 2023లో అధికారంలోకి రాకముందు మొట్టమొదటి సంతకం బెల్ట్ షాపులపైనే అని బీరాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పుడు మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ యువత బతుకు చిత్తు కాకూడదంటే మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలని, మద్యాన్ని ఆదాయ మార్గంగా మాత్రమే చూడకుండా తగిన



## నర్మెట్ట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తా

- **దాత రాళ్ల బండి వెంకట రమణ చారి**

**నంగునూర్, సెప్టెంబర్ 14 ( సిద్దిపేట పవర్ )**

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తా అని దాత రాళ్ల బండి వెంకటరమణ చారి అన్నారు. మండలంలోని నర్మట గ్రామంలో ఆదివారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో పాఠశాల ప్రధానా ద్వారం వద్ద 4 లక్షల 50 వేల రూపాయలతో నిర్మిస్తున్న గేటు పనులను దాత రాళ్ల వెంకటరమణాచారి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ నర్మట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు దాత రాళ్ల బండి వెంకటరమణ చారి చేస్తున్న కృషి , ఆర్థిక సహకారం అభినందనీయం అని, పాఠశాలలో భోజన శాలకు 8లక్షల 50 వేల రూపాయలు, కాంపౌండ్ వాల్ కి 60 వేలు, గేటుకు 4 లక్షల 50 వేల రూపాయలు నిధులు దాత వెంకట రమణ చారి ఇవ్వటం పాఠశాల విద్యార్థుల పట్ల ప్రేమ కు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల నారాయణ, టీచర్ ఎండి రఫీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## రామచంద్రం కుటుంబానికి బిటేక్ క్లాస్మెంట్స్ చేయూత

- **రూ. 30 వెలు అందజేత**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 14 ప్రతినిధి** రామ చంద్రం మరణం తీరని లోటు ఆర్థిక సహాయం అందజేసిన 2008 10 బిటేక్ క్లాస్మెంట్స్ అనారోగ్యంతో తోటి స్నేహితుడు రామ చంద్రం మృతి చెందడం బాధాకరమని, వారు లేని లోటు ఆ కుటుంబానికి తీరనిదని 2008 10 బ్యాచ్ బిటేక్ క్లాస్మెంట్స్ రాజు, సుధాకర్ అన్నారు. ఇటీవల తోటి స్నేహితుడు అనారోగ్యంతో రామ చంద్రం మృతి చెందిన విషయం తెలుసుకుని ఆదివారం జగదేవపూర్ మండలం గొల్లపల్లిలో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి స్నేహితుల ద్వారా పోగుచేసిన రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అధైర్య పడొద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. తోటి స్నేహితుడి వారి కుటుంబానికి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలవాలని సూచించారు.



## కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ

- **ఎర్రజెండా నిరంతరం ప్రజల పక్షమే**
- **కూనంనేని సాంబశివరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని, 4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ కు విముక్తి కలిగిందని,సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సీపీఐ నాయకులు,ఆ గ్రామ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కె.భీమన్న స్థూప ఆవిష్కరణ లో భాగంగా దౌలాపూర్ గ్రామంలో గాంధీ చౌరస్తా నుండి స్థూపం వరకు డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థూప ఆవిష్కరణ చేసి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి భారతదేశానికి ఆగస్టు 15 1947 న స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణను నిజాం నవాబు తమ ఆధీనంలో పెట్టుకుని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు,దేశముఖ్ లు,జమిందార్ లు,జాగిర్ధార్ లను,రజాకార్ల తో తెలంగాణ ప్రజలను పన్నుల రూపాల్లో, చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి,మాక్దూమ్ మోహినోద్దీను,అనభేరి ప్రభాకర్ రావు తదితర కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు పిలుపునిచ్చి ప్రజల





చేత బందుకులు పట్టించి నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం బీకర పోరాటం నిర్వహించారన్నారు..భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం లో 4500 మంది అమరుల ప్రాణత్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు..,కొన్ని పార్టీలు ఈ చరిత్ర ను వక్రీకరిస్తున్నాయని,హిందూ ముస్లిం ల గొడవగా,వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తో భారత దేశంలో హైదరాబాద్ ను విలీనం చేసారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పక్షాన నిరంతరం పోరాడుతామని పేదవాడికి అండగా ఎర్రజెండా ఉంటుందని ఆయన అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,రిటైర్డ్ జడ్జ్ జయసూర్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,యెడల వనేశ్, కొమ్ముల భాస్కర్,కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్దన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగ కృష్ణ స్వర్గం రాజేశం,నర్సింహారెడ్డి,ప్రజాసంఘాల నాయకులు సంగెం మధు,రామగళ్ల నరేష్,మిట్టపల్లి సుధాకర్,వేల్పుల ప్రసన్న కుమార్, కానుగుల రామనకర్,భీమన్న కుటుంబ సభ్యులు, పార్టీ సానుభూతి పరులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓగులాపూర్ గ్రామంలో ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు

- **స్థానిక ఎన్నికల్లో ఓగులాపూర్ లో కాంగ్రెస్ జెండా ఎగురావేయడం కాయం**
- **చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

ఈ రోజు నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ గారి ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా మీసం మహేందర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పది ఏండ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యమన్నారు కేవలం కాంట్రాక్టర్ల, brs నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావ్ ల లబ్దికోసం కమిషన్ వచ్చే పనులకు మాత్రమే పెద్ద పిటా వేసారు తప్ప గ్రామాలకు ఒరగాబెట్టింది ఏమి లేదన్నారు అంతేకాకుండా ప్రతి పక్షాలు చేసే కుట్రలను తిప్పికొట్టాలని మరియు సోషల్ మీడియా లో ఎప్పటికప్పుడు పార్టీ, ప్రభుత్వంపై brs, బీజేపీ పార్టీలు చేసే దృశ్య పచారన్ని అడ్డుకొని ప్రజలకు నిజ నిజాలు తెలియజేయాలనీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు .ఈ కార్యక్రమం.ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ , గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్ల రాజు,ఉప అధ్యక్షుడు గొరిమిల్ల మహేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లెంకాలపల్లి భాస్కర్, పేర్ల భూమయ్య ,బజబోయిన శ్రీనివాస్ , గౌరవెయిన లింగం ,బెక్కం వెంకటేశ్,షాదుల్ల ,బాసవరజు తిరుపతి,గైని వాసుదేవ,రమేష్,md బాపుమియా,వివిధ గ్రామా శాఖ అధ్యక్షులు మంద శ్రీకాంత్,నక్క రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ చల్లగా చూడమ్మా

**కొడిపల్లి సిద్దిపేట పవర్ :-**



మండల పరిధి లోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం కావడంతో భక్తులతో రద్దీగా మారింది ఉదయం ఆలయ పూజారి శివప్ప అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించి ఒడిబియ్యం పోసి నల్ల పోచమ్మ మమ్ములను చల్లగా చూడమ్మా అని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు నీటి ఎద్దడి లేకుండా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలయ ఈవో రంగారావు, ఆలయ కమిటీ సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డిలు ఏర్పాట్లను చేశారు.